గ్రహస్థితి:

మేషంలో కుజుడు; కన్యలో రాహువు; వృశ్చికంలో గురువు; ధనుస్సులో రవి, బుధ, శుక్రులు; మకరంలో శుక్రుడు; మీనంలో కేతువు; చంద్రుడు తులా, వృశ్చిక, ధనుర్మకరాలలో.

* * * *

జంగారం ధర 6, 7 తేదీలలో పెరుగుతుంది.

* * * *

వేరుశనగపప్పు, నూనె ధరలు ఈ వారమంతా సాధారణంగా వుంటవి. 7వ తేదీ మాత్రం కొంత తగ్గి ఉంటుంది.

తారాబలం-చంద్రబలం

1959 జనవరి 4 వ తేదీ ఆదివారంనుంచి జనవరి 10 వ తేదీ శనివారంవరకు)

మేషం: [అశ్వని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారం రెండవ సగం సుఖవంతంగా గడుస్తుంది. కుటుంబంలో ఇంతవరకు ఉంటున్న అశాంతి పరిస్థితులు తగ్గిపోతవి. స్థిరాస్తి కొనే ప్రయత్నాలు సఫలం అవుతవి. ఒక హోదాలో ఉన్న మనుష్యులతో మీరు పెట్టుకొనే లేదా దేనాలు సంతృప్తికరంగా పూర్తి అవుతవి. మీరు శుల్లు విడిచి బయట పరాయిచోట్ల తిరుగుతున్నా మీ సౌఖ్యానికీ, సౌకర్యాలకు లోపం వుండదు. డబ్బు రాబడి గత వారంకన్నా బాగుంటుంది. మీ మనస్తత్వంలో కూడా మంచి మార్పులు వస్తవి. ముఖ్యంగా ధైర్యం, ఉత్సాహం బాగా కుదురుకుంటవి. వ్యవహారాలలో జయం లభిస్తుంది. 5, 6 తేదీలలో త్రిప్పట; పుణ్య కార్యాలు.

వృషభం: [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండవలసిన కాలం. లౌకిక వ్యవహారసంబంధంలో మీరు చేసే పెద్ద ఆలోచనలు కార్యరూపం పొందుతవి. దూర ప్రయాణాలు చాలా అనుకూలంగా సాగుతవి. ఇతరులకు డబ్బు అప్పు ఇచ్చే విషయంలో తొందరపాటు వద్దు. సారపాటు చేయటంవల్ల బంధు మిత్రులలోనే విరోధం తెచ్చుకోవలసి వస్తుంది. ఈవారం డబ్బు రాబడిలో ఎంత పెంపుదల కనబడుతుందో డబ్బు ఖర్చులో కూడా అంత పెంపుదల కనబడుతుంది. వృత్తిలో మంచి మార్పుల సూచనలు కనబడతవి. 9, 10 తేదీలలో సంఘాధిపత్యం; త్రిప్పట; వ్యవహారాలకై ప్రయాణాలు.

మిథునం: [మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారం అంతగా సుఖవంతమైన కాలం కాదు. ముఖ్యంగా డబ్బు ఇబ్బందులు ఎక్కువగా ఉంటవి. రాబడి మొదట కనబడినంత తృప్తికరంగా తుండదు. మధ్యలో ఎన్నో ఆటంకాలు తప్పవు. కాని, తచ్చిపడే ఖర్చులు అమితం అందు వల్ల ప్రతిక్షణం లోపం రాకుండా చూసుకొంటూ జాగ్రత్తగా ముందుకునడవడంకోసం చాలా శ్రద్ధ పడవలసి వస్తుంది. స్థిరాస్తి విషయంలో కొత్త వ్యవహారాలు తలయెత్తే సూచన లున్నవి. పిల్లల ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. 4, 5 తేదీలలో వృత్తిలో వృద్ధి లక్షణాలు; తగాదాలు.

కర్కాటకం: [పునర్వసు 4 వ పాదం. పుష్యమి, ఆశ్లేష.]

ఈ వారం పెద్ద మొత్తాలుగా డబ్బు ఖర్చు, తద్వారా లాభకరమైన మార్పులు వస్తుంది. అధికారం, మర్యాద పెరుగుతవి. (గహబలం ప్రకారం ఈ వారం-నుంచి వృత్తిలో పెంపుదల వస్తుంది. తప్పకుండా చెయ్యాలి అని తాపత్రయపడుతూ వున్న దూరపు ప్రయాణాలు ఈ వారం సాగే సూచనలు లేవు. వారం రెండవ భాగంలో మీకు మనశ్శాంతి ఉండదు. మీరు సౌమ్యంగా ఉండాలి అని అనుకొంటున్నా కొందరు మిమ్ము లేదా వివాద వ్యవహారాలలోకి లాగుతారు. ఆరోగ్యం విషయంలో బాగా జాగ్రత్తగా ఉండాలి. 9, 10 తేదీలలో పరోపకారపు పనులు; విందులు; వినోదాలు.

సింహం: [మఘ, పుబ్బ, ఉత్తర 1 వ పా.]

ఈ వారం బాగా యోగదాయకంగా ఉంటుంది. శ్రమ తక్కువ; ఫలితం ఎక్కువ. మనుష్య ప్రయత్నానికి దైవానుకూలత సరిగా ఉండటంవల్ల జీవనమార్గంలో ఉత్సాహంతో ముందుకు పోగలుగుతారు. కోర్టు వ్యవహారాలలో ధన వ్యయం కావలసినదానికన్నా ఎక్కువగా అవుతుంది. అయినా చివరకు మీరు చిక్కులలో నుంచి బయటపడతారు. స్థిరాస్తి మీద, విలువగల వస్తువాహనాలమీద ఈ వారం డబ్బు ఎక్కువగా వ్యయపరుస్తారు. వృత్తి, ఉద్యోగాలలో అభివృద్ధి కనబడుతుంది. 7, 8 తేదీలలో పుణ్య కార్యాలు; ప్రయాణాలు; శుభ వార్తలు.

కన్య: [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

ఈ వారం శ్రమ, ఖర్చు ఎక్కువ. అందుకు తగిన సుఖం, లాభం కనబడవు. అది గాకుండా ఇతరుల తాపత్రయాలను పైన వేసుకొని స్వంత పనులను అశ్రద్ధ చెయ్యటంవల్ల రాదగిన లాభం కూడా భగ్నం అయిపోతుంది. ఈ వారం ఆరోగ్యం విషయమై బాగా జాగ్రత్తగా వుండాలి. ఎక్కువ అయ్యే డబ్బులు తగిలే అవకాశా లున్నవి. వ్యవహార సందర్భాలలో సాధ్యమైనంతవరకు రాజీ పద్ధతిలో పరిష్కారం చేసుకొనటం మంచిది. కాని, ఒకే పట్టుదల చూపితే అనుకూలత ఉండదు. వృత్తిలో శ్రమ ఎక్కువ. 4, 5 తేదీలలో డబ్బు రాబడి; శుభ కార్యాలకై వ్యయం.

తుల: [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ 1, 2, 3 పా.]

ఈ వారం అంతగా ప్రాత్సాహవంతమైన కాలం కాదు. డబ్బు రాబడి తృప్తికరంగా వుండదు. ఖర్చులు ఎప్పటి కప్పుడు పెరిగిపోతూ ఉంటవి. ఇతరులకు తప్పు ఇచ్చిన డబ్బు విషయంలో ఇబ్బందులు ఏర్పడుతవి. స్థిరాస్తి సంపాదన ప్రయత్నం ఫలవంతం అయ్యే సూచనలు తక్కువ. అధికారులవల్ల ప్రోత్సాహకరమైన వార్తలు వినగలుగుతారు. ఇతరులకు సహాయం చెయ్యబోయి వివాదాలు తెచ్చుకొంటారు. వారం రెండవ భాగంలో వృత్తిలో మంచిమార్పులు కనబడుతవి. 6, 7 తేదీలలో శుభ కార్యాలు; పెద్ద ఖర్చులు.

వృశ్చికం: [విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ.]

ఈ వారం డబ్బు విషయంలో అంతగా యోగప్రదంగా కనబడకపోవచ్చు. కాని, సాటి సంఘంలో గౌరవ ప్రతిష్ఠలు ఎక్కువ అవుతవి. పదిమందికి సహాయం చెయ్యడం, పదిమంది పలుకుబడి సంపాదించడం జరుగుతుంది. గృహంలో సంతోష సంఘటనలు జరుగుతవి. బంధు మిత్రుల రాకపోకల హడావిడి ఎక్కువగా వుంటుంది. వారం రెండవ భాగంలో దైన, గురు కార్యకలాపాలు తృప్తికరంగా నిర్వహిస్తారు. శుభ కార్యాలకు సంబంధించిన ప్రయత్నాలలో అవుల మద్దత్తు దొరుకుతుంది. 9, 10 తేదీలలో వృత్తి వ్యాపారాలలో లాభం; పుణ్య కార్యాలు.

ధనుస్సు: [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఇది విజయవంతమైన వారం. మీ శక్తి సామర్థ్యాలకు, డబ్బు మొదలైన సాధనసంపత్తికి మించిన కార్యకలాపాలలో ప్రవేశించి వాటిని అన్ని విధాలా విజయవంతంగా గట్టెక్కించగలుగుతారు. మీకు ఈ వారం అంత సుఖవంతమైన వారం కాదు. మీరు శ్రమ పడుతూ ఇతరుల సుఖాన్ని, సంతోషాన్ని చూడవలసిన కాలం. సాటివారితో నాయకత్వాన్ని వహించగలుగుతారు. ఎన్నో రోజుల నుంచి ఎటూ తేలకుండా వుంటున్న వ్యవహారాలు శ్రమలేకుండా మీ దగ్గరకు వచ్చి పరిష్కారం అవుతవి. వృత్తిలో కూడా ఈ వారం కొంత పెంపుదల కనబడుతుంది. 5, 6 తేదీలలో శరీర ఆరోగ్యం; త్రిప్పట.

మకరం: [ఉత్తరాషాఢ 2, 3, 4 పా శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా.]

మీ పట్టుదలతో ఇంతవరకు ఒకవిధంగా పక్కం చెడకుండా వచ్చిన వ్యవహారాలు ఇప్పుడు కొంత వరకు చిక్కులలో పడే సూచనలు కనబడుతున్నవి. అందువల్ల మీరు వివేక బలంతో చిక్కులను తగ్గించుకోడానికి ప్రయత్నించండి. ఈ వారం ప్రయాణాలు ఎక్కువ. కాని, ఆ ప్రయాణాల వల్ల జరిగే ఫలితం తక్కువ. ఈ వారం కుటుంబంలో వివాదాలు, అనారోగ్యం మొదలయిన అశాంతి లక్షణాలు కనబడుతవి. వారం రెండవ భాగంలో పిల్లల సంతోష సంఘటనవిషయంలో అనుకూలత కనబడుతుంది. వృత్తిలో సుఖవంతమైన మార్పులు వస్తవి. 9, 10 తేదీలలో విజయ వార్తలు; వస్త్ర, వాహన లాభం.

కుంభం: [ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పా.]

గ్రహబలం బాగా అనుకూలంగా వుంది. స్వప్రయత్నాలు సఫలమవుతవి. ఇతరుల సహాయం కూడా లభిస్తుంది. ఇతరుల పరిస్థితులు మారడం వల్ల ఫలితాలు మారడం వుంటవి. ఇంతవరకు ఫలితాలు సుముఖంగానే వున్నవని రాష్ట్రాలనుండి వచ్చిన వార్తలు ఋజువు చేస్తున్నాయి. ఇంకా త్యాగాలు చెయ్యవలసి రావచ్చు. ఈ అరశాలన్నీ కొత్త సంవత్సరపు ఆశాభావాలకు నిరుత్సాహ వాతావరణాన్నే కలిగిస్తాయి. ప్రభుత్వం నుంచి జరగదగు సహాయం మాట అలా వుంచి, పరిశ్రమలోని వారు తమ సమస్యల పరిష్కారానికి పూనుకోవడం అవసరమని పెక్కు సార్లు సూచించివున్నాళ్లు. పరిశ్రమలోని వారు ఒక్క త్రాటిమీద నిలబడాలనే అభిప్రాయం, నటీనటులకు, టెక్నీషియనులకు, యితరులకు కూడా కలిగినది.

కాగా పరిశ్రమకు చెందిన వేర్వేరు సంస్థలు మొత్తం మీద ఫిలిం పరిశ్రమ పునర్నిర్మాణానికి దోహద మీయగల ఒక పథకాన్ని నిర్ణయించుకోవాని. నిర్మాణం విషయంలో కొన్ని నియమాలను స్వయంగా విధించుకొని, వాటికి కట్టుబడి వుండడం, పబ్లిక్ రెలేషన్స్ శాఖల ద్వారా ఫిలిం పరిశ్రమలోని స్థితిగతులను ప్రజలకు, ప్రభుత్వానికి కూడా తెలియజేస్తూ వుండడం, ఎగుమతి వ్యాపారాభివృద్ధి— ఇవి ముందుగా పరిగణనలసిన సమస్యలు. నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, సినిమా థియేటర్ల యజమానులేగాక నటీనటులు, టెక్నీషియనులు కూడా కొన్ని కట్టుబాటులను తమకు తామై నిర్ణయించుకోవడం అవసరం. మూడు సంవత్సరాలంభంలో పరిశ్రమలోని వారు తమ జీవితాలను ఈ లక్ష్యాల సంసిద్ధికి అంకితం చేసి, కృషి ప్రారంభించడం సముచితం కాగలదు.

('స్క్రీన్' నుంచి)

రూపవాణి

కొత్త సంవత్సరంలో ఫిలిం పరిశ్రమాభివృద్ధికి అవకాశాలు

గడచి పోయిన సంవత్సరంలో ఫిలిం పరిశ్రమకు వివరీతమైన ఒత్తిడి కలిగింది. ఈ ఒత్తిడికి ముఖ్య కారణం ముడి ఫిల్ము సరఫరా విషయంలో క్లిష్ట పరిస్థితినూచన ఈ పరిస్థితి ఆ రోజు కాలోజు విషమిస్తున్నదే కాని తెరిపినపడ్డ కాన రాదు. పన్నుల భారం ఒకటి—చిత్ర నిర్మాణవ్యయ మితిమీరిపోవడం ఒకటి—ఇవి అన్ని పరిశ్రమ మనుగడకే అగ్నిపరీక్షను తెచ్చిపెట్టినవి. కొత్త సంవత్సరం భావి ఉజ్జ్వలంగా వుండగలదనే ఆశలు రేకెత్తిస్తున్నది. ఇతర పరిశ్రమలలోని వారితోపాటు ఫిలిం రంగంలోని వారు కూడా ఈ ఆశాభావాన్ని పంచుకొనడం అనమంజసం కాబోదు. ముందు మేలు జరగవచ్చునన్నే ఎప్పటికి ఆశ పెట్టుకోవలసి వున్నప్పటికీ, చిక్కు పరిస్థితులు యింకా కొనసాగితే వాటిని ఎదుర్కొనడానికి కూడా మనం ఆయత్తమై వుండాలి.

ఫిలిం పరిశ్రమ ఈనాడు అనేక విధాల క్లిష్ట పరిస్థితుల నెదుర్కొంటున్నప్పుడు వాటిని చక్కబరుచుకొనడానికి పరిశ్రమలోని వారు పెద్ద ప్రయత్నం చెయ్యనిదే కొత్త సంవత్సరం ఉజ్జ్వలంగా వుండగలదని ఆశపెట్టుకొనడం వ్యర్థమే కాగలదు. ఫిల్ముల అంతస్తు హెచ్చడానికి, పరిశ్రమ గట్టి పునాదులనై స్థిరపడడానికి పరిశ్రమలోని వారు సమష్టిగా కృషి చెయ్యాలి. ప్రభుత్వం యిప్పుడిప్పుడు ఫిలిం పరిశ్రమల విషయంలో కొంతవరకు శ్రద్ధాశక్తులు వహిస్తున్న మాట నిజం. అయితే పరిశ్రమ పట్ల ప్రభుత్వం పైభరి పూర్తిగా మారిపోయి తమకు సహాయం చెయ్యగలదని ఆశించడం వినేక వంతమైన చర్య కానేరదు. ఫిలిం ఫైనాన్స్ కార్పొరేషన్, ఫిలిం ఇన్‌స్టిట్యూట్ ముడి ఫిల్ము ఉత్పత్తికి కర్మాగారం స్థాపనవంటివి—ప్రభుత్వం తలపెట్టినవి—కార్యరూపం ధరించవలసివుంది.

రాష్ట్రీయ ప్రభుత్వాలు వినోదపు పన్నుల విషయంలో ఏదో సౌకర్యం కలిగించవచ్చుననే సూచన కానరాదు. కొత్త సినిమా థియేటర్ల నిర్మాణానికి ఎక్కువ అవకాశమిచ్చే జాడ కానరాదు. పెక్కు రాష్ట్రాలు అన్ని రాష్ట్రాలలోను పన్నుల భారంగా ఒకే తీరున వుండాలనే సాకులో సినిమా థియేటర్లనుంచి ఇంకా ఎక్కువ పన్నులు వసూలు చెయ్యడానికే ప్రయత్నిస్తున్నాయి.

తృతీయ పంచవర్ష ప్రణాళిక ప్రారంభం కాబోతున్నది. పరిశ్రమ ఈ ప్రణాళికా సాఫల్యానికి

(శీ వ పేజీ తరువాయి)

నిధులు సంస్థల పాలక వర్గాలలో సభ్యత్వం వహించి వున్నారు కదా అని ప్రభుత్వోద్యోగులు ఉద్యమంలో అడుగడుగునకు తోడ్పాటు కలిగించు కొనడం యెవరూ హర్షించలేరు. ప్రభుత్వ ప్రాతినిధ్యం కూడా ఒక్క రాష్ట్ర సంస్థలలోనే వుంటుంది. కేంద్ర, ప్రాథమిక స్థాయిలలో ప్రాతినిధ్యం ఉన్నత సహకార సంస్థల నుండే వుంటుంది కాబట్టి ఉద్యమం పై నుంచి క్రింది వరకూ ప్రభుత్వ ప్రాతినిధ్యంతో వుంజీవించి వుంటుందని భయపడ నక్కరలేదు. సంస్థలు ప్రభుత్వ నాటా ధనాన్ని వాడను చేసిన తరువాత సహకార సంస్థలు ప్రభుత్వ సంపర్కం యేవిధంగానూ కలిగివుండక 100 కి 100 పాళ్లు ప్రజాస్వామిక సర్వసత్తాక సంస్థలుగా వ్యవహరిస్తాయి.

గ్రామార్థిక పరిశీలక సంఘంవారు సూచించిన విస్తృత సహకార విధానం ప్రాథమిక స్థాయిలో ఉద్యమ మూలసూత్రాలకు భిన్నమని భావించడం భ్రమజనితమే కాని వాస్తవం కాదు. 50 సంవత్సరాలు గ్రామస్థాయిలో సంఘాలు నడిపి ఆశాభంగం పొందిన సహకార లోకం 5 సంవత్సరాల క్రితం ఏర్పడిన సంఘాల వ్యవహారపద్ధతి ప్రకారం పరిశీలించి ఫలితాలు మారడం వుంటవి. ఇంతవరకు ఫలితాలు సుముఖంగానే వున్నవని రాష్ట్రాల నుండి వచ్చిన వార్తలు ఋజువు చేస్తున్నాయి.

రామం టీ. కాం. స్నాతకుడయ్యాడు. అప్పుడు ఏకాత్మ వెంటనే రిజల్ట్సుతోపాటు ఉద్యోగం కూడా వచ్చింది. ప్రస్తుతం హైదరాబాదులో ఉంటున్నాడు. అతనిది తూర్పు గోదావరిలో ఉన్న ఒక పల్లెటూరు. ఈ వెధవ ఆఫీసు కాగితాల మధ్య పడి నలిగి చిరిగిపోతున్న అతని మనసుకి కొంత విశ్రాంతి కావాలనిపించింది. పల్లెటూరు పోవాలని పించింది. ఎలాగూ రెండు నెలలు 'ఎలెవ్‌డ్ లీవు' ఉందిగదా అని సెలవుపెట్టి సొంత వూరికి బయల్దేరాడు రామం. మూడేళ్ళనుంచి తీరని కోరిక ఆనాడు తీరింది రామానికి.

ఇదానిది అదోరకం తత్వం. పట్నవాసంలో ఉన్నా అతనికి పల్లెటూరివాతావరణంమీదే మనసు. "పదేపదే పంబురుగాలికి నూగు గులాబి గుత్తులూ, పసందుగాపసిడికంకులు వంగిన పంట పైరులూ" చూడాలని అతని ఆకాంక్ష. అవును పట్నంలో ఉన్న మిల్లుల అవిరళకృషివల్ల ఉత్పన్నమైన ఆ పొగ గొట్టపు గాలి పరిమళము చూసినవాడికి అలాంటి వాటిమీద మనసవడం సహజమే. దొరికిన చేవఖుతాలూకు బుట్టలో వేసుకుని ఒక భుజాని కడీ, మరో భుజానికి పలనూ తగిలించుకొని వడివడిగా పోయే ఆ పల్లె ప్రజని చూడాలని అతని ఉత్సుకత. "నేనేమీ మహిషవాహనుడికి తీసిపోను అన్నట్లుగా ఓ గేదెమీద కూర్చుని 'బావా! ఎప్పుడు వచ్చితివ'నో 'జండుపై కపిరాజ'నో రాగాలాపన సాగించే ఆ కుర్ర పాలేర్లని చూడాలని అతని కోరిక. గేదెలనూ... ఆవులనూ ...మేతకు వదిలేసి పదిమంది కుర్రాళ్లూకలిసి కేరింతాలుకొట్టూ, గోళీకాయలు ఆడుకుంటుంటే వాళ్లతో కలిసి ఆడుకోవాలని పించినా 'డిగ్నిటీ' వచ్చి అడ్డుగా నిలబడుతుంది. సాయంత్రం అయేటప్పటికి పాలు పితికేసుకుని, ఆ పాల తప్పేలా ఓ చేత్తో పట్టుకుని మరో చేత్తో కర్ర టకటకలాడిస్తూ, ఆ రోజు వడిన శ్రమని నెమరువేసుకుంటూ, 'కిర్రు కిర్రు' చెప్పులతో ఇళ్ళుకుపోయే ఆ కృషీవలులను చూసి తన మనసు ఉర్రూతలూగుతుంది. సంజవేళలో వదలూ... పాటలూ...పాడుకుంటూ బారులు తీర్చి ఆ పంట పొలాలనుంచి వూళ్లోకి వచ్చే ఆ కూలి జనంతో కలిసిపోవాలనిపిస్తుంది. నిజానికి ప్రపంచంలో ఉన్న అందమంతా అక్కడే కట్టకట్టుకుని వచ్చి నివసిస్తాంధా అనిపిస్తుంది అతని మనసుకి.

రామం తన పల్లెటూరికి వచ్చేశాడు. తల్లీ, తండ్రీ అప్యాయంగా పలకరించారు. ఇరుగూ, పొరుగూ "రామం వచ్చాడటమ్మా" అని తెగ చెప్పుకున్నారు. పూర్వ స్నేహితులందరూ ప్రేమగా పిలిచి పలకరించారు. "ఎంతవాడవయ్యావోయ్" అన్నారు అవధాన్లుగారు ముక్కుపొడుం పట్టుగట్టిగా ఘాటుగా పీలుస్తూ. "శారదా...పిల్లాడూ ఏరోయ్" అని అడిగింది ప్రక్కింటి రాధమ్మగారు గోడమీంచి పలకరిస్తూ. "పుట్టింట్లో ఉన్నారండి" అని వినయంగా సమాధానమిచ్చాడు. ఏకాఏకీ మూడువందల మైళ్ళు దాటి వచ్చాడేమో ఆ రోజుకి విశ్రాంతి తీసుకున్నాడు రామం.

ఆ వూరిలో అది ఒక తటాకం. దాని చుట్టూ కొంతమేర మొక్కలూ...,మరికొన్ని మేర చెట్లు గ్రాండూ..., ఒక ప్రక్క దేవాలయమూ..., ఉన్నాయి. ఒక సాయంత్రం సరదాగా చెరువు గట్టుకి పోయి చప్పట్లమీద కూచున్నాడు రామం. అందరూ వచ్చి కాసేపు కబుర్లు చెప్పి తర్వాత ఆడుకుందుకు పోయారు. ఆడవాళ్లు బిందెలతో నీళ్లు ముంచుకుని ఇళ్లకు పోతున్నారు. వాళ్లని చూడగానే చెల్లో చేపలు ఓపారి పైకి వచ్చి "కులాసా" అని పలకరించి, కాసేపు పైన తిరిగి 'మరి వెళ్లొస్తా' అని వెళ్లిపోతున్నాయి. ఆకాశంమీద కొంగలు గుంపులు గుంపులుగా ఎగిరి ఇళ్లకు పోతున్నాయి. పోబోతున్న సూర్యుడు 'ఇక్కడ ఎవరో క్రొత్త వ్యక్తి ఉన్నట్టున్నాడే' అని ఓసారి రామంకేసి చూసి చక్కాపోయాడు. నంబి నారాయణ పళ్లూ, పువ్వులూ-పళ్లెంలో పెట్టుకుని, మడిగా గుళ్లోకివెళ్లి గంట మోగిస్తున్నాడు. గుడిలో మోగిన ఆ గంట ప్రతిధ్వని రామం హృదయంలో మోగినట్లయింది. "ఆరే, పికటే పడిపోయిందే" అనుకుంటూ, అంతవరకూ ఆనందాబ్ధిలో ఈతకొడ్తున్న అతని మనసు అప్పుడు మళ్లీ బాహ్య ప్రపంచంలోకి వచ్చింది. "పొలానికి వెడదామనుకుని మర్చిపోయాను.... సరే.... రేపు వెళ్లాలి" అని అనుకుంటూ నిద్రబోతున్న నిద్రగన్నేరు చెట్లవంక ఓసారి చూసి ఇంటి ముఖం పట్టాడు. ఇంటికి వెళ్లి భోజనంచేసి ఆనాటికి ఈ ప్రపంచంతో తెగతెంపులు చేసేసుకుని నిద్రదేవి ఒడిలోకి ఒరిగాడు.

మరునాడు సాయంత్రం పెందరాలే పొలానికి బయల్దేరాడు రామం. దారి పొడుగునా వచ్చిన మేస్తున్న దూడలు, పచ్చటి ఆకులతో కళకళలాడుతున్న మామిడిచెట్లూ, చెట్లక్రింద చల్లగాలికి కూచునికబుర్లు చెప్పుకుంటున్న కుర్రాళ్లూ వీటన్నిటినీ చూస్తుంటే అతనికి ఆనాడు చాలా ఆనందం కల్గింది. త్వరత్వరగా పొలంకేసి నడిచాడు రామం. పొలానికి చేరుకున్నాడు. ముందుగానే రామాన్ని చూసిన సుబ్బయ్య గబగబా త్రాట్లు చెట్టక్కాడు.

మంజకాయలు ముందలేసుకుని తెలిసి ఇస్తున్నాడు సుబ్బయ్య. రామం 'కన్నులు' తీసుకుని తింటున్నాడు.

"అయ్యగారూ! అమ్మగార్ని చినబాబుగార్ని తీసుకొచ్చారుకదీ?"అని అడిగాడు సుబ్బయ్య.

"లేదురా...నే నొక్కణ్ణే వచ్చాను"అన్నాడు రామం.

"ఇంతకీ కొలు ఈ పంట అయింతర్వాత ఎవరికీ ఇస్తారంటగదంకీ?"అని ప్రశ్నించాడు.

"అబ్బే నువ్వుండగా ఇంకెవరికీ ఇస్తారా" అన్నాడు రామం మాటవరసన కనుకున్న మాట చేగానికి ఆశ్చర్యపోతూ.

కొద్దిగంటలముందు ఆ విషయం తండ్రి ప్రస్తావించగా 'నువ్వని నమ్ముకొని ఉన్నవాడికి ద్రోహం చెయ్యకూడదు' అన్నాడు తాను. తండ్రైనా పట్టుదలలో అవలేదు. ఏదో మాట వరసకన్నాడు. అది అప్పుడే పిడి చెవిని పడింది. పుకార్ల వేగం ధ్వనికాంతుల వేగం కంటె ఎక్కువేమిటి కొంపతీసి?'ఇన్‌స్టీన్' ఆ విషయం చెప్పలేదే?అక్కడక్కడ చెవులకి గోడలు ఉన్నట్టే గోడలకి చెవులుకూడా ఉంటాయి కాబోలు. సందేహంలేదు. యిది "పుల్లల" కమలాకరంగారి అవిరళ కృషియొక్క అద్భుత ఫలితం అయి ఉంటుంది. అని పరిపరివిధాల ఆలోచనలు అతని మనసులో కాసేపు పరుగెత్తాయి.

మరునాడు సాయంత్రం పెందరాలే పొలానికి బయల్దేరాడు రామం. దారి పొడుగునా వచ్చిన మేస్తున్న దూడలు, పచ్చటి ఆకులతో కళకళలాడుతున్న మామిడిచెట్లూ, చెట్లక్రింద చల్లగాలికి కూచునికబుర్లు చెప్పుకుంటున్న కుర్రాళ్లూ వీటన్నిటినీ చూస్తుంటే అతనికి ఆనాడు చాలా ఆనందం కల్గింది. త్వరత్వరగా పొలంకేసి నడిచాడు రామం. పొలానికి చేరుకున్నాడు. ముందుగానే రామాన్ని చూసిన సుబ్బయ్య గబగబా త్రాట్లు చెట్టక్కాడు.

మంజకాయలు ముందలేసుకుని తెలిసి ఇస్తున్నాడు సుబ్బయ్య. రామం 'కన్నులు' తీసుకుని తింటున్నాడు.

"అయ్యగారూ! అమ్మగార్నీ చినబాబుగార్నీ తీసుకొచ్చారుకదీ?"అని అడిగాడు సుబ్బయ్య.

"లేదురా...నే నొక్కణ్ణే వచ్చాను"అన్నాడు రామం.

"ఇంతకీ కొలు ఈ పంట అయింతర్వాత ఎవరికీ ఇస్తారంటగదంకీ?"అని ప్రశ్నించాడు.

"అబ్బే నువ్వుండగా ఇంకెవరికీ ఇస్తారా" అన్నాడు రామం మాటవరసన కనుకున్న మాట చేగానికి ఆశ్చర్యపోతూ.

కొద్దిగంటలముందు ఆ విషయం తండ్రి ప్రస్తావించగా 'నువ్వని నమ్ముకొని ఉన్నవాడికి ద్రోహం చెయ్యకూడదు' అన్నాడు తాను. తండ్రైనా పట్టుదలలో అవలేదు. ఏదో మాట వరసకన్నాడు. అది అప్పుడే పిడి చెవిని పడింది. పుకార్ల వేగం ధ్వనికాంతుల వేగం కంటె ఎక్కువేమిటి కొంపతీసి?'ఇన్‌స్టీన్' ఆ విషయం చెప్పలేదే?అక్కడక్కడ చెవులకి గోడలు ఉన్నట్టే గోడలకి చెవులుకూడా ఉంటాయి కాబోలు. సందేహంలేదు. యిది "పుల్లల" కమలాకరంగారి అవిరళ కృషియొక్క అద్భుత ఫలితం అయి ఉంటుంది. అని పరిపరివిధాల ఆలోచనలు అతని మనసులో కాసేపు పరుగెత్తాయి.

కండలు తిరిగిన ఛాతీని ఓ సారుపు విరిచి, స్వేద బిందువులు నేలమీద రాలుతుండగా గబగబా రెండంగల్లో వెళ్లి రెండు మామిడికాయలు పట్టుకువచ్చాడు సుబ్బయ్య.

"మంజికాయలు తిన్నతర్వాత మామిడికాయలు తినాల్లెండి అందుకని. ఏంపులువను కున్నారేంటి? యిది కొత్తచెట్టు. పూరగాయకి మా బాపుంటుందితెండి.' అంటూ మామిడికాయ ముక్కలు చేతి కందించాడు రామానికి. ఓసారి 'బ్లేడ్' అన్నాడు రామం తిన్న మంజికాయల్ని అలుగుతూ. సుబ్బీ కబుర్లలోకి దిగారు.

"అయ గారూ, చేపోటి అనతాంది కోప్పడరుగదా!" అన్నాడు అనుమానిస్తూ సుబ్బయ్య.

"ఏమిట్రా అడుగు పర్వాలేదు" అని అభయమిచ్చాడు రామం.

"ఆయ్యగారు మా మంచోరు' అని మనస్సులో అనుకున్నాడు సుబ్బయ్య. వెళ్లి సలహాదారి చూడాలనే సూచా లేకుండా ఇన్నేళ్లనుంచి తనలోనే అణగి ఉన్న కోరికను కోరేశాడు. అలాగేలే అని అనేశాడు రామం. పట్టుచూడాలని వెళ్లి ప్రజల కోరిక. వెళ్లికు పోవాలని పట్టవాసవు ప్రజల తహతహ. అంతా విచిత్రం.

రాత్రి పొద్దుపోయేటప్పుడు కూర్చుని జరిగిన సంగతి వాడి ఆమాయకత్వానికి నవ్వుకుంటూ చెప్పుకుంటున్నారు రామం, తండ్రీను. అదే సమయంలో వెన్నెల్లో మంకమంచం మీద కూచుని సుబ్బయ్య ఎంకితో అంటున్నాడు.

"అయ్యగారు పన్ను అయిదరాబాదు తీసుకెడతారంటే! ఎంకీ!" ఇన్నాళ్లనుంచీ కాదు ఇన్నేళ్లనుంచీ తీరని కోరిక తీరుతున్నట్లుగా వూహించుకుంటూ ఆనందంతో ఉన్నాడు.

ఆ రెండు నెలలూ యిట్టే గడిచిపోయినట్లు యింది రామానికి. పెంపు అయిపోవచ్చింది. ఇంక రెండు రోజుల్లో బయలుదేరి వెళ్లాలి మళ్లీ. అతను సుబ్బయ్య మాట మర్చిపోయాడు. ప్రయాణానికి సిద్ధపడుతున్నాడు.

రామం ఫలానా రోజున ఫలానాబస్సుకి బయలు దేరి రాజమండ్రి వెళ్లి, ఆ తర్వాత అక్కడినుంచి హైదరాబాదు వెడ్తాడని తెలిసింది సుబ్బయ్యకి. తను పన్నున్నట్లు సుబ్బయ్య రామానికి జ్ఞాపకం చేయలేదు కాని ప్రయాణానికి సిద్ధమవుతున్నాడు.

ఆ రోజు వచ్చింది. సుబ్బయ్య చక్కగా ఉతికిన చొక్కా, పంచీ కట్టుకున్నాడు. కోనుటి వెంకన్న దగ్గిరికి వెళ్లి ఓ కానీ ఇచ్చి నూది పిన్నీను కొని పెట్టుకున్నాడు ఎన్నడు ఎరుగనిది. ఆవాళ ఆ కొబ్బరిపీచులాంటి జుట్టుకి కాస్త కొబ్బరినూనె రాశాడు. బహుశ జీవితం మొత్తంమీద ఏ మూడు నాలు సార్లు రాసుకుని ఉంటాడో! అమాయకుడు తల దువ్వుకుని ఎంకితోటి "ఎల్లొస్తానే" అంటున్నాడు సుబ్బయ్య.

"అల్లాగెడితే అయ్యగారు నవ్వుతారు ఎర్రి మొగమా! ఆ మశీలమ్మ గార్నడికి కాస్తంత పాగడరు పట్టుకొస్తా! రాసుకుందువుగాని ఆగు!" అని ఎంకి మశీలమ్మగారింటికెళ్లి కాస్త 'పాగడరు' పట్టుకొచ్చి సుబ్బయ్య మొహానికి పులిమింది. తనకి తృప్తిగా ఉండేదాకా సుబ్బయికి అన్ని సోకులూ చేసింది.

"మళ్లీ టయిము దాటతాదే...నె ఎల్లొస్తా... జాగర్త" అంటూ కుండలో దాచిన పదిహేను రూపాయిలూ మొలలోదోపుకొని, కర్ర పుచ్చుకుని వడివడిగా అయ్యగారింటికి వెళ్లాడు.

"బాబుగారు ఉన్నారండీ...?" అడిగాడు సుబ్బయ్య పెద్దయ్యగార్ని.

"ఇప్పుడే బయలుదేరి వెళ్లాడురా...ఏం ఎందుకేమిటి?" అని అడుగుతున్న పెద్ద అయ్యగారి మాటలకు సమాధాన మివ్వకుండానే గబగబా పరుగెత్తినట్లుగా నడిచాడు సుబ్బయ్య బస్సు స్టాండుకి. రెండంగల్లో చేరుకున్నాడు.

"రాజమండ్రం పోయే బస్సిదయ్యా?" అని ప్రశ్నించాడు ఆ స్టాండు గుమాస్తాని.

"ఏం, వెళ్లిపోయింది, తర్వాత బస్సు వాలు గంటే" అంటున్న గుమాస్తా మాటలు పూర్తిగా సుబ్బయ్య చెవులకి సోకలేదేమో. మరుగా మెదిల్తే తరిగిను పనుగనతోటి ఏదో గొణుక్కుంటూ.....


BURGOYNE'S